స్థాపితం : 1930
LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM
స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు
జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి




# జమీన్ రైతు




సంపుటి : 78 సంచిక 24 15-6-2007 శుక్రవారం 16 పేజీలు విడి ప్రతి : రూ. 5/-

నియోజకవర్గాల

## పునర్విభజనను స్వాగతిస్తున్న సిఎం!

కాగల కార్యం గంధర్వులు తీర్చినట్లు నియోజకవర్గాల పునర్విభజన తనకు ఉపయోగపడుతున్నదని సంతోషపడుతున్నాడు ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి. అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా రెండేళ్ల వ్యవధి వున్నప్పటికీ, ఇప్పటి నుంచే అందుకు మానసికంగా, రాజకీయంగా సిద్ధపడుతున్నాడు ముఖ్యమంత్రి. గత కొంత కాలంగా ఆయన తీసుకునే ప్రతి నిర్ణయంలోనూ రేపటి ఎన్నికల కోణం కన్పిస్తున్నది. కొత్తగా మంత్రులైన వారికి కూడా ఆయన చేసిన హితబోధ, ఇచ్చిన లక్ష్యం కూడా ఎన్నికలలో విజయం కావడం తెలిసిన సంగతే. అందుకోసం ఇప్పటి నుంచే వ్యూహం రచిస్తున్నారాయన. ఎన్నికలలో విజయం సాధించాలంటే ప్రధానంగా రెండు అవరోధాలను అధిగమించాలి. అందులో మొదటిది – సహజంగా ప్రజలలో ఏర్పడే ప్రభుత్వ వ్యతిరేకత; రెండవది – అభ్యర్థులుగా నిలిచే సిట్టింగ్ ఎమ్మెల్యేల మీద ప్రజా ద్వేషం. మొదటి దానికి బాధ్యుడు ముఖ్యమంత్రి మాత్రమే. ఎంత బాగా పని చేసినా, ఎన్ని మంచి కార్యక్రమాలు చేపట్టినా ప్రజలకు ప్రభుత్వాన్ని వ్యతిరేకించడానికి ఏదో ఒక కుంటి సాకు దొరకడం చాలా సార్లు అనుభవపూర్వకంగా రుజువైన సత్యం. ఈ సమస్యను అధిగమించడానికి ఎన్నికలకు ముందుగా ప్రజల దృష్టిని మళ్లించే కార్యక్రమాలు ఏదో ఒకటి చేపట్టక తప్పదు. అందుకు తగిన ఆలోచనలు ఇప్పటి నుంచే చేస్తున్నాడు ముఖ్యమంత్రి.

సిట్టింగ్ ఎమ్మెల్యేల సమస్య చాలా క్లిష్టమైనది. నూటికి తొంభై శాతం మంది ఎమ్మెల్యేలు ప్రజలలో చెడ్డ పేరు తెచ్చుకున్నట్లు అన్ని రకాల సర్వేలలో రుజువౌతున్నది. వారిని మళ్లీ అభ్యర్థులుగా నిలబెడితే ప్రభుత్వం పట్ల సానుకూలత వుండే ఓటర్లు కూడా కాంగ్రెస్‌కు వ్యతిరేకం అయ్యే ప్రమాదం స్పష్టంగా కన్పిస్తున్నది. మరొకప్రక్క ఆయా ఎమ్మెల్యేల మీద అసంతృప్తి, ద్వేషం పెంచుకున్న కాంగ్రెస్ కార్యకర్తలు కూడా వెన్నుపోట్లు పొడిచే ప్రమాదం వుంది. ఇటీవల జరిగిన పంజాబ్ ఎన్నికలలో కాంగ్రెస్ ఓటమికి ప్రధాన కారణం సిట్టింగ్ ఎమ్మెల్యేల మీద వ్యతిరేకత అని రుజువైంది. కొత్త అభ్యర్థులను నిలబెట్టిన చోట అధిక శాతం కాంగ్రెస్ విజయం సాధించింది. పాత ఎమ్మెల్యేలలో మూడు వంతుల మంది ఓటమి చవి చూశారు. మూడేళ్ల క్రితం తెలుగుదేశం ఓటమిలో కూడా ఈ విషయం ప్రధానంగా కనిపించింది. తెలిసి తెలిసి ప్రజలలో చెడ్డపేరున్న వారిని అభ్యర్థులుగా నిలబెట్టి పార్టీకి నష్టం కొని తెచ్చుకోవడం ఆత్మహత్యా సదృశ్యమని భావిస్తున్నాడు ముఖ్యమంత్రి. 40 నుంచి 50 శాతం ఎమ్మెల్యేలను ప్రక్కకు తప్పించి, కొత్త వారికి అవకాశం ఇవ్వడం తన ఎన్నికల వ్యూహంలో కీలక భాగంగా భావిస్తున్నారాయన. మామూలు పరిస్థితుల్లో అది సులభమైన విషయం కాదు. సరైన కారణం లేకుండా ఎమ్మెల్యేలకు టిక్కెట్లు నిరాకరిస్తే, వారు పార్టీని భూస్థాపితం చేస్తారు. ఈ సమస్యను అధిగమించడానికి నియోజక వర్గాల పునర్విభజన ఒక మార్గంగా కన్పించడం ముఖ్యమంత్రిని సంతోషపెడుతున్నది.

> **చేతికి చమురు అంటకుండా 40 నుంచి 50 శాతం మంది ఎమ్మెల్యేలను పునర్విభజన ద్వారా తప్పించ వచ్చనేది సిఎం వ్యూహం.**

పునర్విభజనలో నియోజకవర్గాల రూపు రేఖలు మారిపోతున్నాయి. కొన్ని అసలుకే రద్దవుతుంటే, తతిమావన్నీ కొత్త మండలాల చేరిక, తీసివేతలతో కొత్త రూపు సంతరించుకొంటున్నాయి.

తొరవ 14వ పేజీలో

## కడప అయితే తప్పులన్నీ ఒప్పులే!

విజిలెన్స్, ఏసిబి వంటి సంస్థల దాడులకు గురైన అధికారులను ఆ కేసులు ఒక కొలిక్కి వచ్చే వరకు సస్పెన్షన్‌లో పెట్టాలన్నది చట్టం. కానీ వైఎస్ రాజశేఖరరెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి చట్టం చెత్త బుట్టలోకి వెళ్లిపోయింది. లంచం తింటూ ఏసిబికి రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిపోయి జైలుకు వెళ్లిన అధికారులను కూడా వారు విడుదలై వచ్చీ రాగానే ప్రమోషన్ ఇచ్చి మరీ కీలక ఉద్యోగాలలో నియమించడం ఆనవాయితీ అయింది. అయితే ఈ అదృష్టం అందరికీ రాదు. క్రైస్తవ మతానికి చెందిన వారు, లేదా కడప జిల్లా వాసులైతే మాత్రమే ఈ వరం దక్కుతుంది. ఆ కోవలో తాజా భాగ్యశాలి ఒంగోలు జిల్లాకలెక్టర్ కె.దేవానంద్. గ్రూప్ వన్ నుంచి ఐఎఎస్‌కు ప్రమోట్ అయిన అధికారి ఆయన.

ఆయన మీద గతంలో విజిలెన్స్ శాఖ ఒక కేసు దాఖలు చేసింది. దానిపై విచారణ ఇంకా కొనసాగుతూంది. అటువంటి కేసులున్నప్పుడు

తొరవ 14వ పేజీలో

## కెకె వారసుడెవరు?

పిసిసి అధ్యక్షుడు కె.కేశవరావుకు తగిన వారసుడి అన్వేషణలో నిమగ్నమై వున్నారు ముఖ్యమంత్రి ఆంతరంగికులు. కెకెను ఇంకా ఆ పదవిలో కొనసాగించడం అటు పార్టీకి ఇటు తమకు కూడా క్షేమం కాదనే నిశ్చయానికి వచ్చేశారు వారు. రాజ్యసభ సభ్యుడిగా తరచూ ఢిల్లీకి వెళ్తున్న కెకె, అక్కడి వర్గాలలో ముఖ్యమంత్రి వ్యతిరేక ప్రచారం చేస్తున్నాడని వీరికినుక. మామూలుగా మాట్లాడుతున్నట్లు కన్పిస్తూనే వైఎస్ మీద విషం క్రుమ్మరిస్తున్నారని; ఆయన్ను ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా పక్కకు తప్పించకపోతే ఏదో ఒక రోజు కోలుకోలేని నష్టం వస్తుందని నిశ్చితాభిప్రాయానికి వచ్చేశారు ముఖ్యమంత్రి ఆంతరంగికులు. ఆ భావన వైఎస్‌లో కూడా వుందో లేదో మాత్రం తెలియదు. కెకెకు వారసుడిగా వచ్చేవాడు తెలంగాణాకు చెందిన మైనార్టీ నేత అయితే బాగుంటుందని; ఆ స్థాయి మనిషి మైనార్టీలలో దొరకకపోతే నమ్మకస్థుడైన బిసి నేతనెవరినైనా ఎంపిక చేయాలని వీరు ప్రయత్నిస్తున్నారు.






అలాంటి సమయంలో భార్గవ్ బిజినెస్ పనిమీద ఇరవై రోజుల పాటు విదేశాలకు వెళ్లాల్సొచ్చింది. ఎవరు చెయ్యాల్సిన పనులు వాళ్ల కప్పగించి, కావేరికి, శశాంక్‌కి వంద జాగ్రత్తలు చెప్పి వెళ్లిపోయాడు. ఇప్పుడ తనికి కావేరిని గురించిన బెంగ ఏ మాత్రం లేదు. అంతా పువ్వులా చూసుకుంటున్నారని నమ్మాడు. అంటే అంతలా నటిస్తున్నారు సుమిత్ర తదితరులు. ఇందులో మరో రహస్యం వుంది. జనార్దన్ కావాలనే, చక్కగా ప్లాన్ చేసి అతన్ని విదేశాలకి పంపాడు.

ఆ మర్నాడే, హైటెక్కిల్లిన సుమిత్ర ఉత్సాహంగా వచ్చి కావేరిని చుట్టేసి... నా తల్లే! నిజంగా నీది మంచి జాతకమే! లేకపోతే రాకుమారుడిలాంటి వరుడు నిన్ను కోరి వస్తాడా? అంటూ ముద్దులతో ముంచేసింది. ఏవిటి పిన్నీ? రాకుమారుడేమిటి? నన్ను కోరి రావడం ఏమిటి? అయోమయంగా అంది కావేరి. అదేనే! విక్రమ్ అని మన వైజాగ్ అబ్బాయే! అమెరికాలో డాక్టర్‌గా వున్నాడు. డాక్టరంటే మామూలు డాక్టరనుకున్నావా? కార్డియాలజిస్ట్! ఓపన్ హార్ట్ సర్జరీ... ఇట్టే చేసి పారేస్తాట్ట! కోట్లు సంపాదిస్తున్నాడు. మొన్నే పదికోట్లు పెట్టి చికాగోలో రాజభవంతిలాంటి ఇల్లు కూడా కొన్నాట్ట! మనిషి సరేసరి! సినిమా హీరోలా వుంటాట్ట! అతగాడికి మన సాంప్రదాయాలన్నా, సంస్కృతులన్నా చచ్చే ఇష్టమట! ఎక్కడో నీ ఫొటో చూశాట్ట. నిన్ను తప్ప చేసుకోనని కూర్చున్నాట్ట! నిజంగా నీ అంత అదృష్టరాలెవరూ వుండరే... ఆనందంతో సుమిత్రకు ఒళ్లే తెలియడం లేదు.

నిల్చున్న పాటునే కూలబడి పోయింది కావేరి. ఇప్పుడు నాకు పెళ్లేమిటి పిన్నీ! అంది తడబడుతూ. ఇంకా నువ్వు చిన్న పాపాయివే అనుకుంటున్నావా? అసలు మీ అమ్మా నాన్నా వుంటే ఇలా వుంచేవారా? ఈ పాటికే నీ పెళ్లి అంగరంగ వైభవంగా చేసేవారు కాదూ! కళ్లు తుడుచుకుంటూ అంది సుమిత్ర. కావేరికి నోట మాట రావడం లేదు. పోన్లే తల్లీ! అమ్మా, నాన్నా లేరని నువ్వేం బాధపడకు! తల్లితండ్రుల్లా మేం లేమూ! ఏ లోకంలో వున్నా అక్కా బావగారూ సంతోషించేలా ఆ పెళ్లేదో మేమే ఘనంగా చేస్తాం! మళ్లీ సుమిత్రే అంది. అంత పెద్ద డాక్టరంటున్నారు. చాలా సంపాదించాడంటున్నారు. మరి మన కావేరమ్మకి ఈడుసరిపోతుందమ్మా? అంతా వింటున్న భీముడు అనుమానంగా అన్నాడు. అదే నేనూ అనుకున్నాను. కానీ అతని చదువు చిన్నతనంలోనే పూర్తయిందట. చాలా తెలివిగల వాడవడంతో వయసు కూడా ఎక్కువగా వేశారట! ఉత్సాహంగా అంది సుమిత్ర.

నాకిప్పుడే పెళ్లొద్దు పిన్నీ! నేనింకా చదువుకోవాలి! మెల్లగా అంది కావేరి. విస్తుపోయింది సుమిత్ర. ఛదువుదేం వుంది తల్లీ! అక్కడైనా చదువుకోవచ్చు! అనుకున్నప్పుడల్లా ఇంత మంచి సంబంధం వస్తుందా? ఈ సంబంధం విషయం తెలిసి మన శశి కూడా ఎంతో పొంగిపోయాడు! అంది అనునయిస్తున్నట్టు. బావ మురిసిపోయాడా? చివ్వున తలెత్తి అంది కావేరి. అవును కావేరీ! శశిక్కూడా అతనెంతగానో నచ్చాడు! అంటూ వచ్చాడు మహేష్.

> **జరిగిన కథ**
>
> కావేరి ఒంటరిగా ఇంట్లో వున్నప్పుడు మహేష్ పది మంది గూండాలను తీసుకొచ్చి మానసికంగా ఆమెను వేధిస్తాడు. ఆఫీసు వ్యవహారాల్లో జోక్యం చేసుకోవద్దని, శశి, భార్గవ్ చెప్పినట్లు వినవద్దని హెచ్చరిస్తాడు. తాము చెప్పినట్లు వినకుంటే శశి కుక్క చావు చస్తాడంటాడు మహేష్.
>
> ఇక చదవండి...

అతన్ని బావ చూశాడా? బావేంటి. నేను కూడా చూశాను. ఓహ్! వెరీ హేండ్‌సమ్ గయ్! వారం రోజుల క్రితం అమెరికా నుంచి వచ్చాడట. ఎంతమంది పిల్లల్ని చూసినా నచ్చలేదట. అదృష్టవశాత్తూ నీ ఫొటో ఎక్కడో చూశాట్ట. అంతే నీ గురించి ఎంక్వయిరీ చేసి, నీకు పెళ్లి కాలేదని తెలిసి రాయబారం పంపాడు. నీకూ నచ్చితే వారం రోజుల్లో పెళ్లి చేసుకొని జామ్మంటూ అమెరికా ఫ్లైట్ ఎక్కెయ్యొచ్చమే! మరింత ఉత్సాహంగా అన్నాడు మహేష్. కావేరి ఒంట్లోని రక్తమంతా నీళ్లుగా మారిపోయినట్లు, నరనరాల్లోని శక్తి మంత్రించినట్లు మాయమైనట్లు అనిపించింది. అసలే ఎవరికీ చెప్పుకోలేని నరకయాతననుభవిస్తుంటే మధ్యలో ఈ ప్రళయం ఏమిటి? అయినా బావకి తను ఎంబిఏ చెయ్యాలనుకుంటోందని తెలుసు! మరీ పెళ్లికి ఎందుకు ప్రోత్సహిస్తున్నాడు! తనకి నా మీద ఎలాంటి ప్రేమా లేదా? అనుకుంటేనే ఆమెకి దుఃఖం వచ్చేస్తోంది. కావేరీ! వాళ్లు సాయంత్రం ఫార్మాలిటీగా నిన్ను చూసుకోవడానికి వస్తున్నారు. అతన్ని చూశాక, నీకతను నచ్చితేనే చేసుకుందువు గానీ సరేనా! నవ్వుతూ అంది సుమిత్ర.

ఇంతకీ ఈ సంబంధం ఎవరి ద్వారా వచ్చింది? కాస్త ధైర్యం గానే అంది కావేరి. ఎవరో ఏమిటి మా కమిటీ మెంబర్ జయప్రద గారు లేరూ! ఆమెకి స్వయానా పెద్దమ్మ కొడుకట. నీ ఫొటోని చూపించి అడిగితే మన వివరాలన్నీ ఆవిడే చెప్పిందట! సాయంత్రం ఆవిడకూడా వస్తుంది. నీ సందేహాలన్నీ అడిగి తీర్చుకో! అంటూ నవ్వేసింది సుమిత్ర. ఇంతకీ బావేడీ? పాలిపోయిన మొహంతో అంది కావేరి. ఇద్దరం కలిసే వచ్చాం. అతనున్న హోటల్ నుంచి ఇంతలో ఎటు పోయాడో! అన్నాడు మహేష్ చుట్టూ చూస్తూ. నేనెక్కడికీ పోలేదు... వరుడి ఫొటో చూస్తున్నాను... అంటూ వచ్చాడు శశాంక్. అతని కళ్లలోకి పరిశీలనగా చూసింది కావేరి. కానీ ఆమె ఆశించిన భావమేదీ ఆ కళ్లలో ఆమెకి కనిపించలేదు. ఏవిటి? ఫొటో తెచ్చావా? అంటూ అతని మీద పడి ఫొటోని లాక్కుంది రమ. దాన్ని చూసి... వావ్! ఎంత అందంగా వున్నాడు. అక్కా! నీకు నచ్చకపోతే నేను చేసుకుంటానే ఈ హీరోని! అంది అల్లరిగా.

ఛ! ఏవిటా వాగుడు! అంటూ కూతుర్ని ముద్దుగా విసుక్కుని ఫొటో తీసుకొని కావేరికందించింది సుమిత్ర. తను కూడా వరుణ్ని మెచ్చుకుంటూ. ఫొటో చేతులు మారింది. అందరి మొహాల్లోనూ తృప్తి చోటు చేసుకొంది. వయసులో అమ్మాయిగారికన్నా కాస్త పెద్దగా వున్నా అబ్బాయి గారు అమెరికా దొరలాగే వున్నారు మెచ్చుకుంది సీతాలు. అయితే కావేరి మొహం మాత్రం భావరహితంగా వుంది. ఏవిటి... అతగాడు అమెరికాలో వుంటున్నాడు. ఎన్ని అలవాట్లు న్నాయో అని కంగారు పడిపోతున్నావా! అక్కడున్నా అతను లిక్కర్ల జోలికి పోడట! నవ్వాడు మహేష్. అదీ అతనే చెప్పాడా? అంది కావేరి. ఆమె అడిగిన తీరుకి బిత్తరపోయారంతా. లేదు వాళ్ల వాళ్లు చెప్పారు! అంది సుమిత్ర. అయినా సాయంత్రం వస్తారుగామ్మా! అప్పుడన్నీ వివరంగా కనుక్కోండి! అమాయకంగా అన్నాడు భీముడు. కనుక్కోకుండా పిల్లని అంతదూరం ఇస్తామా? పెళ్లి మరో ఏడాది తర్వాతైనా చెయ్యొచ్చు గానీ ఎవడికి పడితే వాడికెలా ఇస్తాం? అంది సుమిత్ర. కావేరీ! నువ్వు దీన్ని గురించి ఇంతలా ఆలోచించాల్సిన పనేం లేదు. నీకతను అన్నివిధాలా నచ్చితేనే చేసుకో! లేకపోతే బలవంతం ఏమీ లేదు.

అయినా నువ్వు చేసుకోవాలే గానీ, ఇంతకన్నా గొప్పవాడే వస్తాడు. నువ్వు చక్కగా చూసి, అతని అభిరుచులు తెలుసుకుని... అప్పుడు నీ అభిప్రాయం చెప్పు! కనీసం నీ వయసున్నా ఆ కుర్రాడు రమని చేసుకుంటానన్నా ఎగిరి గంతేసి మరీ పెళ్లి చేసేదాన్ని. కానీ రెండూ అనుకూలంగా లేవే! అదోలా నిట్టూర్చింది సుమిత్ర. కావేరమ్మా! అబ్బాయిగారు బావున్నారు గానీ, మీరంత దూరం వెళ్లిపోతారంటేనే నాకు బాధగా వుంది! దిగులుగా అన్నాడు భీముడు. నేనంతదూరం వెళ్తున్నానని నువ్వు బాధ పడుతున్నావు గానీ తాతా..! నాలాంటి ఆత్మీయురాలు దూరం అవుతోందన్న బాధ నేనభిమానించే పెద్ద మనుషులకు లేదు! అంటూ విసురుగా తన గదిలోకి వెళ్లిపోయింది కావేరి. బిత్తరపోయారంతా. శశాంక్ మొహం పాలిపోయింది. సాయంత్రం అయ్యేసరికి 'వంశధార' మరింత అందంగా ముస్తాబయింది. భీముడు తదితరులూ కలిసి రాబోయే పెళ్లి వారి కోసం రకరకాల పిండివంటలు చేస్తున్నారు. శశాంక్ మామిడి తోరణాలు పెళ్లంత హడావిడిగా కడుతున్నాడు. అతనిలోని ఆనందం చూశాక జనార్దన్ దంపతులకు, వారి పిల్లల్లోనూ అనుమానం మటుమాయమయింది. కావేరిక్కూడా దిగులు ఏంలేదు.

ఆరు గంటలు దాటుతుండగా ఖరీదైన రెండు కార్లు వచ్చి ఇంటి ముందు ఆగాయి. అందరూ ఒక్కసారిగా అలర్టయి పోయి, వచ్చిన వారిని ఆహ్వానించడంలో పడిపోయారు. వరుడి కోసం ఆతృతగా చూస్తున్న వారంతా అతన్ని చూసి విస్తుపోయారు. నిజంగానే అతను చాలా అందంగా, హుందాగా వున్నాడు. ఆరడుగుల పొడవుతో ఒత్తయిన నల్లని క్రాపుతో, చురుకైన చూపుతో, చిరునవ్వులు చిందే పెదవులతో అత్యంత ఆకర్షణీయంగా వున్నాడు. "ఫొటోలో కన్నా అందంగా వున్నాడు! నిజంగా కావేరమ్మ అదృష్టవంతురాలు" చమర్చిన కళ్లతో అనుకున్నాడు భీముడు. పరిచయ వాక్యాలు, అతిథి మర్యాదలూ పూర్తయ్యాయి. అతని రూపాన్ని చూసి పరవశించి పోయిన పరివారం, అతని వినయ విధేయతలు, మాటలు చూసి మరింత మురిసిపోయారు. చక్కని అలంకరణలో వున్న కావేరిని తీసుకొచ్చి కూర్చోపెట్టింది సుమిత్ర పెళ్లి మాట మేరకు. తలదించుకుని రతీదేవిలా వెలిగిపోతున్న ఆమెని చూసి తేలిగ్గా ఊపిరి తీసుకున్నాడు వరుడు విక్రమ్. ఇదిగో కావేరీ! మా తమ్ముణ్ని సరిగ్గా చూడు. రేపు పెళ్లయ్యాక నేనతన్ని సరిగ్గా చూళ్లేదు! అని గొడవ చెయ్యగలవ్! నవ్వుతూ అంది జయప్రద. మా అమ్మాయి అంత రాలుగాయి కాదు. అయినా మీ తమ్ముడికేం తక్కువగనక! అంది సుమిత్ర కూడా నవ్వేస్తూ.

అందరి బలవంతం మీద అతి ప్రయాసగా తలెత్తి వరుడికేసి చూసింది కావేరి. ఆమె కూడా ఆశ్చర్యపోయిందతని రూపలావణ్యానికి. ఇంతేనా! ఇవి కూడా చూడు! మా వాడెంత గొప్పవాడో అర్థమవుతుంది! అంటూ కొన్ని పేపర్లు కావేరి ముందు పడేసింది జయప్రద. అప్రయత్నంగా వాటినందుకుని చూసింది కావేరి. వాటిల్లో విక్రమ్ ఫొటో, దానికింద "డాక్టర్ విక్రమ్ ప్రతిభా పాటవాలు" అంటూ అమెరికాలో అతను చేసిన అరుదైన గుండె ఆపరేషన్ల గురించి, అతిచిన్న వయసులోనే అతనికొచ్చిన పేరు ప్రఖ్యాతుల గురించి, అందుకున్న అవార్డ్స్ గురించి వివరంగా వున్నాయి. ఏవిటక్కా అవన్నీ ఎందుకు తెచ్చావ్? లోకంలో ఎంత మంది డాక్టర్లు లేరు... ఇండియా వచ్చానని తెలుసుకొని నాలుగు హాస్పిటల్స్ వాళ్లు పిల్చి తోచింది చెప్పమంటే పెళ్లి చెప్పాను. అదో పెద్ద ఘనకార్యం అన్నట్టు ఎగ్జిబిషన్ పెడుతున్నావ్? సిగ్గుపడిపోతూ అన్నాడు విక్రమ్. బావుంది! నువ్వుండేది అమెరికా, పిల్ల వుండేది ఇండియా. పిల్లని దూరాభారం ఇచ్చుకునేప్పుడు కాస్త మంచి చెడ్డ చూసుకోవాలని వాళ్లకుండదా? అంది జయప్రద. పేపర్లు అందరి చేతులా మారాయి. అందరి కళ్లల్లోనూ తృప్తి చోటు చేసుకుంది. అమ్మాయినేమైనా అడగాలనుకుంటే అడగండి? అన్నాడు జనార్దన్ నవ్వుతూ. ఆమెని గురించి అక్కయ్య చెప్పింది. నాకు డబ్బు మీద మక్కువ తక్కువ. అందునా కట్నం తీసుకోవడం నా స్వభావానికి విరుద్ధం.

## రావినూతల సువర్ణా కన్నన్

కాబట్టి నాకు కట్నకానుకలేం వద్దు! పెళ్లి కూడా వైభవంగా చెయ్యాలనేం లేదు. ఎంత సింపుల్‌గా చేసినా పర్లేదు. నేను అమెరికా వెళ్లాక గ్రాండ్ పార్టీ అరేంజ్ చేసుకుం టాను. రవంత సిగ్గుగా అన్నాడు విక్రమ్. ఎంతమాట! మీరు వద్దంటే మాత్రం మేం ఇవ్వడం మానేస్తామా! ఎంత బావగారి పిల్లే అయినా ఇదీ మా బిడ్డలాంటిదే! అందుకే పెళ్లి ఘనంగానే చేస్తాం! కావేరి కేసి మురిపెంగా చూస్తూ అంది సుమిత్ర.

అదికాదండీ... అసలు... ఇంకేం మట్లాడొద్దు. ఐదు లక్షలు కట్నం, యాభై తులాల బంగారు మీరొద్దన్నా పెడతాం. ఘనంగా పెళ్లి చేస్తాం! అతని మాట పూర్తి కాకుండానే అంది సుమిత్ర. తథాస్తు! అనేసింది జయప్రద. ఆ మాత్రం కట్నం కూడా సుమిత్ర ఇస్తుందని ఆమె ఎక్స్‌పెక్ట్ చెయ్యలేదు. కారణం ఆవిడకీ తెలియదు కావేరీ ఈ ఆస్తిపాస్తులకి ఏకైక యజమాని అని. భీముడు వాళ్లూ కూడా ఆనందించారు. సుమిత్ర ఆ మాత్రపు కట్నమైనా ఇస్తున్నందుకు. విక్రమ్ ఓసారి కావేరికేసి చూశాడు. అతని కళ్లు చిత్రంగా ముడుచుకున్నాయి. జనార్దన్ కేసి చూస్తూ... మీకభ్యంతరంలేకపోతే ఈమెతో ఓసారి ఒంటరిగా మాట్లాడతాను! అన్నాడు మెల్లగా. కంగారుగా మొహాలు చూసుకున్నారు జనార్దన్ దంపతులు.

ఏవిటాలోచిస్తున్నారు? కావేరి మొహమాట పడుతోంది కదా... కాస్త ఫ్రీగా మాట్లాడితే ఆమె నైజం మావాడికి, మావాడి నైజం మీ అమ్మాయికి తెలుస్తాయి. ఏం? మీకేమైనా అభ్యంతరమా? అంది జయప్రద చురుగ్గా చూస్తూ. ఛ! ఛ! మాకభ్యంతరం ఏవిటి? అసలా మాట మేమే అనాలనుకున్నాం. రండి! మనం అలా వెళ్లి ఇల్లు, తోటా చూద్దాం! అనేసింది సుమిత్ర. కావేరి, విక్రమ్ తప్ప అంతా పెరటికేసి వెళ్లిపోయారు. కావేరి వెన్నులోంచి ఒణుకొచ్చింది. అరచేతులు చమటతో తడిసిపోయాయి. తల మరింత వాలిపోయింది. ఆమె ప్రవర్తనకి అతనికి నవ్వొచ్చింది. మీకు సిగ్గు, భయం ఎక్కువ అని విన్నాను కానీ మరీ ఇంత భయం అనుకోలేదు. పర్లేదు నేనూ మనిషినే, భూతాన్ని కాదు, కాస్త తల పైకెత్తండి! అన్నాడు మృదువుగా. ఆమె ఓసారి తల ఎత్తి మళ్లీ దించేసుకుంది. మీకు నాతో మాట్లాడ్డం ఇష్టం వున్నట్టు లేదు. మీరెళ్లండి! రవంత నిష్టూరంగా అన్నాడతను. లేదు! లేదు చెప్పండి? అందామె స్థిరంగా కూర్చుంటూ. దట్స్ గుడ్! ఒకటి చెప్పండి! మీకు నేను నచ్చానా? "... ... ..." పర్లేదు చెప్పండి. నచ్చకపోయినా నేనేం అనుకోను! నవ్వాడతను.

(సశేషం)

### కె.ఎ.పాల్ మాటలు పిచ్చివాడి ప్రేలాపనలే అయినా...

# కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టకు మాత్రం నష్టమే!

ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర రెడ్డి వల్ల తన ప్రాణాలకు ప్రమాదం వున్నదని, గత ఎన్నికల సమయంలో ఆయన తనను ఐదు మిలియన్ డాలర్ల విరాళం అడిగాడని, క్రైస్తవ మత ప్రబోధకుడు కెఎ పాల్ చేసిన ఆరోపణలు కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టకు తీవ్రమైన నష్టం కల్గిస్తున్నాయి. కెఎ పాల్ ప్రపంచ



స్థాయికల్గిన మత ప్రబోధకుడు. ఆఫ్రికా ఖండంలో ఆయనను దాదాపు దైవ దూతగా పరిగణిస్తారు. ఎంతో మంది దేశాధినేతలు, ప్రధాన మంత్రులు, అధ్యక్షులు, నియంతలు, సైనిక పాలకులు కూడా కెఎ పాల్ పట్ల విశ్వాసం ప్రదర్శిస్తుంటారు. ఆయన ముందు మోకరిల్లి మరీ ఆశీర్వాదం తీసుకొంటారు. వేల కోట్ల ఆస్తి పాస్తులు కల్గిన అమెరికన్ బిలియనీర్లు సైతం ఆయన భక్తులలో వుండడం విశేషం. ఆయనలో దైవశక్తులున్నాయని, మహిమలున్నాయని ఆయన దీవిస్తే తమను వేధించే సమస్యల నుంచి విముక్తి లభించి, మనశ్శాంతి దొరుకుతుందని వీరందరి భావన. మన దేశంలో కెఎ పాల్ నిర్వహించే శాంతి సందేశ సభలకు లక్షల్లో తరలి వస్తున్నారు జనం. వారాల తరబడి ఆయన వుపన్యాసాలు వినడానికి తీరిక చేసుకొని రావడం కాదు, అక్కడున్నంత సేపు ఏదో పూనకం వచ్చిన వారి వలే ఊగిపోతుంటారు.

ఆయన చేపట్టే సేవా కార్యక్రమాలు కూడా ప్రశంసనీయంగా వుంటాయి. ఎవ్వరూ వేలెత్తి చూపలేని స్థాయిలో వుంటాయి. హైదరాబాద్ సమీపంలోని సదాశివ పేటలో ఆయన నిర్వహించే ఆనంద శరణాలయం నిజంగా ఒక అద్భుతం. లక్షల రూపాయలు డొనేషన్లు, ఫీజులు వసూలు చేసే కార్పొరేట్ స్కూళ్ల కంటే గొప్పగా, ఉన్నతంగా ఆధునిక వసతులతో నడుస్తున్నదా శరణాలయం. ఆ ఆవరణంలోని అందమైన తోటలు, పచ్చటి పచ్చిగడ్డి మైదానాలు, భవనాలు చూస్తే ఏదో ఫైవ్ స్టార్ హోటల్లోనో, సంపన్నులు సరదాకు నిర్మించుకున్న విహార కేంద్రాలలోనూ విహరిస్తున్నట్లు వుంటుంది తప్ప ఒక అనాధ శరణాలయంలో తిరుగుతున్నట్లు అన్పించదు. అక్కడి వంటా వార్పు కూడా ఫైవ్ స్టార్ హోటళ్లకు ఏ మాత్రం తీసిపోదు. దాదాపు 1000 మంది పిల్లలు చదువుతున్నారక్కడ. మరొక గొప్ప విశేషం, ఆ శరణాలయంలో చేరడానికి మత నియమం ఏదీ లేకపోవడం. ఆ సంస్థ నడిచేది క్రైస్తవ భక్తులు ఇచ్చే విరాళాలతో అయినా అక్కడ ఆశ్రయం పొందే అనాధ పిల్లలలో అన్నీ మతాల వారు వున్నారు. వారిని క్రైస్తవ మతంలోకి మారాలని అడగక పోవడం మెచ్చుకోదగిన ఉదారత్వం. తల్లీ తండ్రి లేని అనాధ పిల్లలయితే చాలు, ఆశ్రయం దొరుకుతుంది. ఇక్కడ చదివి పదవ తరగతి పరీక్షలు వ్రాసే పిల్లలలో 90 శాతం మంది ఉత్తీర్ణులు కావడమే కాదు, దాదాపుగా అందరూ ఫస్ట్‌క్లాస్ తెచ్చుకొంటున్నారు. విశాఖపట్నంలో కూడా ఇటువంటి శరణాలయమే నడుపుతున్నాడు కెఎ పాల్.

ఆయన చేస్తున్న మరొక గొప్ప సేవ, దాదాపు 40వేల మంది వితంతువులకు నెల నెలా జీవన భృతి పంపడం. క్రైస్తవ పాస్టర్లు, గ్రామాలలోని చర్చి నిర్వాహకులు సిఫార్సుల ద్వారా ఏ ఆధారంలేని వితంతువులను గుర్తించి, నెల నెల కొంత మొత్తం పంపుతున్నారాయన. ప్రభుత్వం ఇచ్చే ఫించనైనా నాలుగు రోజులు ఆలస్యం అవుతుంది కానీ, పాల్ సంస్థల నుంచి వచ్చే మనీ ఆర్డర్‌లు మాత్రం ఒక్కరోజు తేడా రాదు.

ఇన్ని మంచి పనులు చేస్తూ ప్రపంచమంతా లక్షల మంది నుంచి గౌరవ మర్యాదలు పొందే ఈ మత ప్రబోధకుడు ఉన్నట్లుండి ముఖ్యమంత్రి మీద అంత తీవ్రమైన ఆరోపణలు ఎందుకు చేశాడో ఎవరికీ అంతు పట్టడం లేదు. ఆ ఆరోపణలలో పస లేదన్నది మాత్రం అందరూ అంగీకరించే వాస్తవం. రాజశేఖరరెడ్డికి, కెఎ పాల్‌కు మధ్య చెప్పుకోదగిన సంబంధాలేవీ లేవు. ఇద్దరి మధ్య స్నేహం లేదు; వైరం అసలే లేదు. ఎన్నికల విరాళం అడిగితే అడిగి వుండవచ్చు. ఏ కోణం చూసినా అది తప్పు కాదు. తెలిసిన వారి నుంచి విరాళాలు సేకరించకుండా భారతదేశంలో ఏ రాజకీయ నాయకుడు కూడా ఎన్నికలలో నిలబడి నెగ్గుక రాలేడు. ప్రపంచంలో ఏ దేశంలోనైనా ఎన్నికల విరాళాలు అనేవి తప్పవు. అమెరికన్ అధ్యక్ష ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు కూడా విరాళాలు సేకరించే ఖర్చు పెడుతున్నారు. అందువల్ల పాల్ గగ్గోలు

> **కె.ఎ.పాల్ ఆరోపణల కంటే ఆయన నోరు మూయించడానికి కాంగ్రెస్ పార్టీ పరంగా జరిగిన దాడులు ప్రజల్లో ఆ పార్టీ ప్రతిష్టను దిగజార్చాయి.**

పెట్టినట్లు విరాళం అడగడం ముఖ్యమంత్రి చేసిన నేరం కాదు. అయితే తాను పాల్‌ను విరాళం అడగలేదని చెబుతున్నాడు రాజశేఖరరెడ్డి; అది వేరే విషయం.

పాల్ నడిపే స్వచ్ఛంద సంస్థకు కేంద్ర ప్రభుత్వ గుర్తింపు రద్దు చేశారు.

తొరవ 14వ పేజీలో





నేడే ప్రారంభం Nartaki A/c 70mm dts

నూతన మేనేజిమెంటుతో సర్వాంగ సుందరంగా పునర్నిర్మించిన నర్తకి థియేటర్

"శివాజీ" సినిమాతో నేడు ప్రారంభం!

నెల్లూరు చలన చిత్ర జగత్తుకే మణిహారం "నర్తకి"

అత్యంత ఆధునిక సినీ సాంకేతిక పరిజ్ఞానంతో ఖర్చుకు వెనుకాడక ఇంద్రలోకాన్ని మరిపించే విధంగా రంగుల హరివిల్లుగా తీర్చిదిద్దిన "నర్తకి" సింహపురి ప్రేక్షకులకే అంకితం.

థియేటర్ హైలెట్స్

- ఖరీదైన అధునాతనమైన కొత్త సీటింగ్ సౌకర్యం.
- చెన్నై, హైదరాబాద్ లాంటి మెట్రోపాలిటిన్ సిటీలలో కూడా లేని అద్భుతమైన డిజిటల్ సౌండ్ సిస్టమ్.
- అత్యాధునికమైన స్క్రీన్.
- అత్యంత అధునాతనంగా థియేటర్ ఎలివేషన్.
- ఆధునిక లైటింగ్ సిస్టం.
- హైజీనిక్ క్యాంటీన్, ఫాస్ట్‌ఫుడ్ స్టాల్స్
- పరిశుభ్రమైన, అధునాతన టాయిలెట్స్

లాభాపేక్షలేని ఆకాంక్ష మాది!
సింహపురి ప్రేక్షకులకు మధురానుభూతులను అందించాలన్న ఆపేక్షే మా లక్ష్యం!!

సూపర్ స్టార్ రజనీకాంత్ నటించిన

శివాజి The boss



తో నేడే ప్రారంభం

## నెల్లూరు ముచ్చట్లు

3వ పేజీ కొరవ

సంబంధాలను విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు విచారణ చేస్తున్నారు. పాల్ నెల్లూరులో మూడుసార్లు సువార్త కూటములు పెట్టారు. వాటి నిర్వహణకు డబ్బు ఎక్కడ నుంచి వచ్చిందన్న కోణంలో విచారణ చేశారు. నెల్లూరులో పాల్ సభలను వ్యాపారులు నిర్వహించడంతో వారంతా ఇప్పుడు బిక్కుబిక్కుమంటున్నారు.

### తక్కువ ధరకు రక్త పరీక్షలు

నెల్లూరు ఇందిరాభవన్ రోడ్డులోని విజయ లేబొరేటరీ 22వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని షుగర్, బిపి, కొలస్ట్రాల్-7 పరీక్షలు కేవలం రెండు వందల రూపాయలకే చేస్తున్నారు. అధిక బరువు, లావు తగ్గింపుపై 20 నుంచి 50 శాతం ఫీజు తగ్గిస్తున్నట్లు లేబొరేటరీ నిర్వాహకుడు డాక్టర్ పెంచలరెడ్డి చెబుతున్నారు.

### ప్రగతి చారిటీస్ మానసిక వైద్యశాల

స్వచ్ఛంద సేవా సంస్థగా ప్రగతి చారిటీస్ నెల్లూరీయులకు సుపరిచితమే. ప్రస్తుతం సంస్థ నేతృత్వంలో మానసిక వైద్యశాలను నవాబుపేటలో ఏర్పాటు చేశారు. సుశిక్షితులైన సిబ్బంది, తక్కువ ఫీజు, సేవాభావంతో దీన్ని నడుపుతున్నట్లు నిర్వాహకులు చెప్పారు. తాగుడు, మత్తు పదార్థాలకు బానిసలు, కుటుంబ కలహాలతో బాధపడేవారు, ఆత్మహత్యా ఆలోచనలున్న వారికి ఈ వైద్యశాలలో సైకాలజిస్టులతో కౌన్సెలింగ్, చికిత్స కూడా చేస్తారు.

### మరణం

నెల్లూరు నవాబుపేట వాస్తవ్యుడు తోటపల్లి కేశవులు నాయుడు (83), 4తేది మరణించారు. ఈయనకు భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె వున్నారు. పలువురు కలెక్టర్ల వద్ద సిసిగా వుండి, ప్రస్తుతం తహసీల్దార్‌గా పనిచేస్తున్న తోటపల్లి శ్రీధర్ ఈయన కుమారుడే. ఆత్మీయుడ్ని కోల్పోయిన వీరి కుటుంబానికి మా సానుభూతి.

## కె.ఎ.పాల్

13వ పేజీ కొరవ

దానికి కారణం ఏమిటో మనకు తెలియదు. కేంద్ర ప్రభుత్వానికి చెందిన విదేశాంగ, హోం శాఖలు నిర్ణయం తీసుకొనే విషయం ఇది. తమ సంస్థల గుర్తింపు రద్దుకు సోనియాగాంధీ కారకురాలని; ఆమెపై అమెరికన్ నేతలు వత్తిడి తెచ్చి ఈ రద్దు చేయించారని; సిరియా, లిబియా, ఇరాన్ వంటి దేశాలలో తాను జరిపిన సంధి ప్రయత్నాలు, చేసిన దౌత్యాలు అమెరికన్ అధ్యక్షుడు జార్జిబుష్‌కు కోపం తెప్పించడమే అందుకు కారణమని పాల్ ఆరోపణ. ఆయన చెప్పే కథలో నిజమెంతో మనకు తెలియదు. అయితే ఈ గొడవలు నిజమే అనుకున్నా, వాటితో రాజశేఖరరెడ్డికి సంబంధం వుండే అవకాశం లేదు. అందువల్ల ఆయనపై పాల్ చేస్తున్న ఆరోపణలు పిచ్చివాడి ప్రేలాపనలుగా కనిపిస్తున్నాయి.

కానీ ప్రజలలో వీటి ప్రభావం కన్పిస్తుండడం విచిత్రం. రెండేళ్ల క్రితం వరకు రాజశేఖరరెడ్డి మీద ఎవరు ఎటువంటి ఆరోపణలు చేసినా జనం నమ్మలేదు. ఈనాడు, ఆంధ్రజ్యోతి పత్రికలు ఎన్ని అవినీతి కుంభకోణాలు ప్రచురించినా ఆ పత్రికల విలువ తగ్గిందే తప్ప ముఖ్యమంత్రి మీద జనంలో అభిమానం తగ్గలేదు. కానీ గత కొంత కాలంగా మాత్రం ఆయన మీద ఎవరు ఏ ఆరోపణలు చేసినా, అది నిజమే కాబోలునని సందేహిస్తున్నారు జనం. పదిసార్లు మంచివాడిని పట్టుకొని దొంగ అని పిలిస్తే వినేవాడికి పదకొండేసారి నిజంగా దొంగే కాబోలు అన్న అనుమానం కలిగినట్లుగా వుంది ముఖ్యమంత్రి పరిస్థితి. జలయజ్ఞంలో దోపిడీ, హైదరాబాద్‌లో భూపందారాలు ఆయన పట్ల జనంలో అటువంటి భావనలకు ఆస్కారం కల్పిస్తున్నాయి. తనమీద ఎవరు ఏ ఆరోపణ చేసినా, వాటికి సమాధానాలు చెప్పడం మాని, చేసిన వారి మీద దాడులకు దిగడం, వారి తప్పులు వెతికి వేధించడం ఒక ఆనవాయితీగా మారింది మన రాష్ట్రంలో. కెఎ పాల్ విషయంలో కూడా అదే సూత్రాన్ని పాటించాడు ముఖ్యమంత్రి.

## మేయర్

4వ పేజీ కొరవ

ఎమ్మెల్యేతో సమానంగా గౌరవించి, అడిగినప్పుడు అడిగినంత బిల్లులు చేతిలో పెట్టి పంపాలి. ఈ మూడేళ్లలో ఈ యువకుడు దాదాపు పది కోట్లకు పైగా కాంట్రాక్టుల పేరిట బిల్లులు తీసుకుని వుంటాడని అంచనా. అందుకు కృతజ్ఞతగా ఏ చిన్న అవకాశం దొరికినా ఆనం సోదర ఎమ్మెల్యేలిద్దరి కాళ్ల దగ్గర తాను వున్నట్లుగా కనిపించే ఫ్లెక్స్ బోర్డు కటౌట్లను నగరం మొత్తంలో తగిలిస్తూ వుంటాడు. ఇంతగా ఆనం వారితో మమేకమై, తన కారు మీద వారి బొమ్మలను పచ్చబొట్టు పొడిపించుకున్న వ్యక్తి మేయర్ తనను లంచం అడిగింది అని ఆరోపించడమంటే, దాని వెనుక ఎవరు వున్నారో, ఎవరు ఆ మాటలు పలికించారో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఈ విషయం వాస్తవమని ప్రక్కరోజే రుజువైంది. 4టౌన్ పోలీస్‌స్టేషన్ నుంచి సౌత్ స్టేషన్ అండర్ బ్రిడ్జి వరకు జరుగుతున్న సిమెంట్ రోడ్డు పనిలో నాణ్యత లేదని అధికారులు పని నిలిపివేస్తే, రెండవ రోజు ఎమ్మెల్యే వివేకానందరెడ్డి అక్కడకు వెళ్లి, దగ్గరుండి, పని మొదలు పెట్టించడమే కాక, నాణ్యతపై విచారణ ప్రారంభించిన విజిలెన్స్ అధికారులను అక్కడకే రప్పించి, ఈ పని జోలికి వస్తే తాట తీస్తానని బహిరంగంగానే హెచ్చరిక చేశారు.

ఆయన ఇంతగా బరితెగించిపోవడానికి, మహిళా ప్రతినిధి అన్న జాలి కూడా లేకుండా మేయర్‌ను రాచిరంపాన పెట్టడానికి కారణం - ఆమె చేత ఎట్లైనా రాజీనామా చేయించాలన్న పట్టుదల. బెదరించో, భయపెట్టో, ఒత్తిడి చేసో, అర్ధరాత్రి రౌడీలను ఇంటికి పంపో ఆమె చేత రాజీనామా పెట్టించాలని చూస్తున్నాడు వివేకానందరెడ్డి. ఆమె ఆ పుణ్యం కట్టుకుంటే, ఆ స్థానంలో తన మనసుకు నచ్చిన మరొక మహిళా కార్పొరేటర్‌ను ఆ కుర్చీలో కూర్చోబెట్టి తన కోరిక తీర్చుకోవచ్చునన్నది ఆయన పట్టుదల. కైకా కోరిక తీర్చడానికి తాపత్రయపడే దశరథ మహారాజు వలె అసహనంతో వున్నాడాయన. కానీ తండ్రి మాట జవదాటని రాముడి వారసత్వం శైలజ గారికేమీ లేదు. ఆమె రాజీనామాకు సిద్ధపడడం లేదు. ఎవరి బలహీనతల కోసమో, వ్యసనాల కోసమో మేయర్ వంటి గౌరవప్రదమైన పదవిలో వున్న మహిళ తన పదవిని పరిత్యజించాలనడం ఎంత అనాగరికం? ఈ దుర్మార్గాన్ని ఆపడానికి ఇంత పెద్ద నెల్లూరు నగరంలో ఒక్క మగాడు కూడా లేడా? ఛీ... ఛీ... నెల్లూరు పరువే పోతుందన్నది ఈ అసభ్య రాజకీయాల వల్ల.

## సెల్‌ఫోన్ స్టిక్కర్లు

8వ పేజీ కొరవ

ట్‌లో దొరుకుతున్నాయి. వివిధ రకాల పక్షులు, రకరకాల పూలు, ఆకట్టుకొనే డిజైన్లతో, రంగురంగుల డిజైన్లలో దొరికే ఈ రేడియం స్టిక్కర్లు ఇప్పుడు సెల్‌ఫోన్‌లను వినియోగించే యువతను విశేషంగా ఆకట్టుకొంటున్నాయని వ్యాపారులు చెబుతున్నారు.

## డిజైన్ చీరలు

8వ పేజీ కొరవ

చీరలను ధరించేందుకు మహిళలు మొగ్గు చూపుతున్నారు. చీరలపై ఇలాంటి డిజైన్లు, ఎంబ్రాయిడరీ చేసేందుకు నగరాల్లో అనేకమంది డిజైనింగ్, ఎంబ్రాయిడరీ వర్క్ సెంటర్లను ఏర్పాటు చేసి వున్నారు. వీటిలో కుందన్ వర్క్, అప్లిక్ వర్క్, దేవదాస్ తళుకులు వర్క్, కలర్ బీడ్ వర్క్, స్టోన్ వర్క్, మిర్రర్ వర్క్, స్ప్రింగ్ వర్క్, చైన్ స్టిచ్, ఫ్లై స్టిచ్ వర్క్, షాడో స్టిచ్ వర్క్ చేసిన చీరలకు ఎంతో క్రేజ్ వుంది. ఈ డిజైన్లలో మగ్గంపై చేసే వర్క్‌కు ఎంతో డిమాండ్ వున్నట్లు కాపువీధిలోని రత్నా డిజైనింగ్, ఎంబ్రాయిడరీ వర్క్ నిర్వాహకురాలు రత్నమ్మ చెబుతున్నారు.

## ఫర్ బ్యాగ్‌లు

8వ పేజీ కొరవ

రీలోనూ కొత్తకొత్త మార్పులు చోటు చేసుకొన్నాయి. పుస్తకాలు పెట్టుకొనే బ్యాగులే కదా వాటిలో మోడల్స్ ఏమి వుంటాయిలే అనుకొనే కాలం పోయింది. పుస్తకాల బ్యాగుల్లోనూ ఫ్యాషన్‌గా వుండేవి. రంగులతో చూడగానే ఆకట్టుకొనేలా వుండే బ్యాగులను కొనుగోలు చేసేందుకు పిల్లలు, వారి తల్లిదండ్రులు మొగ్గు చూపుతున్నారు. పుస్తకాలతో పాటు దానిలోనే వాటర్ బాటిల్స్, జామెట్రీ బాక్స్‌లు, స్నాక్స్ బాక్స్ తదితరాలన్నీ పెట్టుకొనేందుకు వీలుగా వుండేందుకు ప్రత్యేకంగా అరలు గల బ్యాగులు మార్కెట్‌లోకి వచ్చి వున్నాయి. వీటిలో కాన్వాస్‌తో తయారు చేసిన బ్యాగులు, రెగ్జిన్‌తో తయారయ్యే బ్యాగులు వున్నా ఎక్కువగా కాన్వాస్‌తో తయారయ్యే బ్యాగులను కొనుగోలు చేస్తున్నారు విద్యార్థుల తల్లిదండ్రులు. వీటితోపాటు చిట్టిపొట్టి పాపాయిలను ఆకర్షించేందుకు బ్యాగులపై ప్రత్యేకంగా మిక్కీమౌస్, టెడ్డీ బేర్‌లు, పప్పీలు, ఫోకమెన్, క్యాట్, తదితర బొమ్మలతో వుండే ఫర్ బ్యాగులను తయారు చేస్తున్నాయి కొన్ని పేరొందిన కంపెనీలు. మిగతా బ్యాగులను కొనుగోలు చేసేదానికంటే 'ఫర్'తో తయారైన చూడగానే ఆకర్షించేలా వుండే బ్యాగులనే పిల్లలు కొనుగోలు చేసేందుకు ఇష్టపడుతుండడంతో ఆయా బ్యాగుల అమ్మకాలు ఎక్కువగా జరుగుతున్నాయి.

## చికెన్ పకోడ

9వ పేజీ కొరవ

ప్రాంతాల్లో దరిదాపులు 400 చికెన్ పకోడ తయారీ బండ్లు వున్నాయి. ఒక్కో బండికి రోజుకు 5 వందల నుంచి వెయ్యి రూపాయల వరకు వ్యాపారాలు జరుగుతుంటాయి. బ్రాందీషాపులు, బార్లు ప్రక్కన ఏర్పాటు చేసుకున్న చికెన్ పకోడ బండ్లు మరింత లాభాలు గడిస్తున్నాయి. నగరంలో చికెన్ పకోడ బండ్లు అన్ని సెంటర్లలో ఏర్పాటు కావడంతో చిన్న చిన్న మాంసాహార హోటళ్ల వ్యాపారాలు కొంతమేర దెబ్బ తిన్నాయి.

## చిత్రసమీక్ష

11వ పేజీ కొరవ

కొడతాడు. విషయం తెలుసుకొన్న ముఖ్యమంత్రి (మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు) ఈ సంఘటనకు కారకుడైన ఎమ్మెల్యేను ప్రజా జీవితం నుంచి తప్పుకోమంటాడు. దీన్ని జీర్ణించుకోలేక పోయిన ఎమ్మెల్యే అనుచరులు తెలివైన ఎత్తుగడ వేసి సిఐను ఆయన భార్య (కళ్యాణి), ముగ్గురి పిల్లలను దుర్మార్గంగా రాళ్లతో కొట్టి చంపించి వేస్తారు. లోకం సిఐ కుటుంబం మొత్తం చనిపోయిందనుకొంటారు. అధికార పార్టీ అధ్యక్షుడు సోమేశ్వరరావు (చలపతిరావు)ను ఒక వ్యక్తి ఎన్నికల్లో టిక్కెట్ ఇవ్వలేదని కొట్టగా అతని చేతులు నరికి తెచ్చిన భగవంతుడు, పార్టీ అధ్యక్షుని అభిమానం పొందుతాడు. సోమేశ్వరరావు అధికార పార్టీలో తెరచాటు నేత రుచీ దేవీ (ముమైతాన్), భగవంతుడిని పరిచయం చేయగా ఆమె ఇక్కడా అక్కడా వత్తించుకొని పార్టీ సహాయ కార్యదర్శిని చేస్తుంది! ఇంతలో జహీర్‌పేట అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నికలు వస్తాయి. భగవంతుడికి అధికార పార్టీ టిక్కెట్ ఇస్తుంది. అతను లేబర్ కాలనీల్లో ఓట్లు కొని, మధ్యతరగతి వారిని మాటలతో మోసం చేసి ఎమ్మెల్యేగా గెలుస్తాడు. గెల్చింది మొదలు దుర్యోధునిలా ప్రతినాయకుని పాత్ర వహించి పోలీసులను ఇబ్బంది పెడుతుంటాడు. నిజాయితీ డిసిపి రంగయ్యనాయుడు (నాగబాబు)ను ఒకసారి తీవ్రంగా అవమానించడంతో రాష్ట్ర పోలీసు అధికారుల అధ్యక్షుడైన ఆయన పోలీసులందరినీ రాజీనామా చేయమనడంతో రాష్ట్రంలో అల్లకల్లోలం మొదలౌతుంది. భగవంతుడు, ముఖ్యమంత్రికి పోలీసుల గొప్పతనాన్ని వివరించి చెప్పి సమ్మె విరమింప చేస్తారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి భగవంతుడు సిఐగా మళ్లీ ప్రస్థానం మొదలెట్టడంతో చిత్రం ముగుస్తుంది.

## మెత్తటి ప్రసాదమే

7వ పేజీ కొరవ

హెడ్ కానిస్టేబుళ్లు ఏళ్ల తరబడి ఇక్కడే పాతుకపోయి వున్నారు. ఇది గమనించిన ఎస్పీ బదలీలకు శ్రీకారం చుట్టి స్పెషల్ బ్రాంచ్‌ను ప్రక్షాళన చేశారు.

## అవినీతి జబ్బు

11వ పేజీ కొరవ

చుక్కల కార్యక్రమానికి ప్రభుత్వం 19 లక్షల 69వేల రూపాయలు వైద్య ఆరోగ్య శాఖకు విడుదల చేసింది. మొత్తం సుమారు 12 లక్షల రూపాయలు పల్స్‌పోలియో కార్యక్రమానికి ఖర్చు చేశారు. మిగిలిన 7లక్షల రూపాయల నిధులను ఇతర ఖర్చుల కింద బిల్లులు సృష్టించి స్వాహా చేయడానికి ప్రయత్నాలు మొదలు పెట్టారు.

## పునర్విభజన

7వ పేజీ కొరవ

సమీకరణలకు తెరలేపింది. కాంగ్రెస్‌లోకి కొత్త ముఖాలొస్తే తప్ప మేకపాటి సోదరుల ఆధిపత్యం కొనసాగే అవకాశాలున్నాయి. తెలుగుదేశంలో కంభం విజయరామిరెడ్డి, మాదాల జానకిరాం, వంటేరు వేణుగోపాలరెడ్డి పోటీదారులుగా నిలవచ్చు.

## ఆర్డర్లీ వ్యవస్థ

7వ పేజీ కొరవ

ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా పేరు తెచ్చుకొన్న మురళీ ఆర్ట్స్ బృందం నేతృత్వంలో మురళీమోహన్‌రావు, దోర్నాల హరిబాబు చేసిన హాస్యవల్లరి ప్రేక్షకులను గిలిగింతలు పెట్టింది. వర్ధమాన నృత్యకారిణులు నదియా, అనన్య ప్రదర్శించిన నృత్యం అబ్బురపర్చింది. విశిష్ట అతిథిగా విచ్చేసిన కేంద్రమంత్రి పురంధరేశ్వరి వీరిద్దరిని అభినందించారు. మురళీ ఆర్ట్స్ కళాకారులను నెల్లూరీయుడు, తమిళనాడులో చేయి తిరిగిన సర్జన్‌గా పేరు తెచ్చుకొన్న డాక్టర్ సిఎం కెరెడ్డి, తెలుగు విద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఆవుల మంజులత జ్ఞాపిక, శాలువాలతో సన్మానించారు.

## స్వాగతిస్తున్న సిఎం

మొదటి పేజీ కొరవ

సిట్టింగ్ ఎమ్మెల్యేలను తప్పించడానికి ఈ మార్పు చేర్పులు ఉపకరిస్తున్నాయని అంచనా వేస్తున్నారు. అందువల్ల కాంగ్రెస్ పార్టీలోని అధిక శాతం నేతలు పునర్విభజనను వ్యతిరేకిస్తున్నా, ముఖ్యమంత్రి మాత్రం అది అమలు కావాలని కోరుకొంటున్నారు.

## బెల్టులు

8వ పేజీ కొరవ

పెద్దవిగా వుండి మెటల్‌తో తయారైన ఈ బకెల్స్‌పై బఫెల్లో, బుల్స్, ఈగల్ బొమ్మలతో పాటు బైక్ సింబల్స్, పులి బొమ్మలు తదితర గుర్తులు గల పెద్ద పెద్ద బకెల్స్ వుండే బెల్టులను ధరించేందుకు ఆసక్తి ప్రదర్శిస్తుండడంతో ఇటీవల కాలంలో వీటి అమ్మకాలు పెరిగాయి.

## తప్పలన్నీ ఒప్పలే

మొదటి పేజీ కొరవ

స్వతంత్ర ప్రతిపత్తి కల్గిన హోదాలలో నియమించడం నిషిద్ధం. కలెక్టర్ పదవి సంగతి ఇక చెప్పనే పని లేదు. అయితే దేవానంద్ కడప జిల్లా వాసి కావడంతో సిఎం ఆయనకు విజిలెన్స్ కేసు నియమాల నుంచి మినహాయింపు ఇచ్చేశాడు.

**నెల్లూరు కార్పొరేషన్ యాజమాన్యాన నడిచే ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో నవాలక్ష సమస్యలు కొలువుదీరి వున్నాయి. మెజార్టీ పాఠశాలల్లో పిల్లలు కూర్చొనేందుకు బల్లలు లేవు. ప్రత్యేక పథకాలు ఎన్నో చేపడుతున్నా మంచినీటి, మరుగుదొడ్ల సౌకర్యం ఒనకూడలేదు. టీచరు పోస్టులు భర్తీ చేయడం లేదు. పలు పాఠశాలల భవనాలు కుప్పకూలేందుకు సిద్ధంగా వున్నాయి. మరిక్కడ పిల్లలెలా చదవాలో 'కార్పో' పాలకులే చెప్పాలి.**



ఎసి నగర్‌లో ఎండా - వాన పడే స్కూల్.

అందరికీ విద్యను అందించడమే తమ ప్రధాన లక్ష్యమని, ఆ దిశగా అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు చర్యలు చేపడుతామని రాష్ట్ర ప్రభుత్వం, పాలకులు, అధికారులు పదేపదే చెబుతుంటారు. విద్య ద్వారానే విజ్ఞానాన్ని సముపార్జించవ

నిజాయితీ లేదని నెల్లూరు నగరంలో వుండే కార్పొరేషన్ పాఠశాలలను పరిశీలించినట్లయితే తెలుస్తుంది. నెల్లూరులో కార్పొరేషన్ నేతృత్వంలో మొత్తం నలభై మూడు ప్రాథమిక పాఠశాలలు, ఏడు ప్రాథమికోన్నత పాఠశాలలు, పదిహేను ఉన్నత పాఠశాలలు నడుస్తున్నాయి. నెల్లూరు మునిసిపాలిటీ నగరం హోదా

స్కూల్‌లో అయితే శ్లాబ్ దెబ్బతిని, కమ్ములు బైటకొచ్చి ఏ క్షణంలోనైనా శ్లాబ్ పెచ్చులూడి మీద పడేలా వుంది. ఎప్పుడు శ్లాబ్ మీద పడుతుందోనని భయాందోళనల మధ్య విద్యార్థులు తరగతుల్లో బిక్కుబిక్కుమంటూ చదువుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. సుబేదారుపేటలో గల ఎలి

# దుస్థితిలో కార్పొరేషన్ స్కూళ్లు

చ్చుని, ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చుని చెప్పే నాయకుల మాటలకు, చేతలకు పొంతన వుండదు. ప్రభుత్వ పాఠశాలలు, కార్పొరేషన్ పాఠశాలల్లో పరిస్థితులను గమనించినట్లయితే ఈ విషయం తేటతెల్లమవుతుంది. ప్రహరీ గోడ లేక, శ్లాబులు కూలిపోయి, పెచ్చులూడుతూ, అపరిశుభ్ర వాతావరణంలో, పట్టించుకొనే నాథుడే లేక శిథిలమై పోతున్న మునిసిపల్ పాఠశాలలను చూసినట్లయితే నిత్యం మైకు



నవాబుపేటలోని తోటబడిలో సేద తీరుతున్న లారీలు

ముందు ఉపన్యాసాలు దంచే పాలకులు, అధికారుల్లో పాఠశాలలు, విద్యార్థుల పట్ల ఎంత అభిమానం వుందో, ఎంత చిత్తశుద్ధి వుందో తెలుస్తుంది. ప్రాథమిక విద్యను ప్రతి ఒక్కరికీ అందించాలని, నిర్బంధంగానైనా ప్రాథమిక



శ్లాబు పెచ్చులూడి పిల్లలపై పడేందుకు సిద్ధంగా వున్న కలెక్టరేట్ ఎదురుగా వుండే చిన్ని అంజనేయులు గుప్త ప్రైమరీ స్కూల్.

విద్యను బోధించాలని, కార్పొరేట్, ప్రయివేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను, కార్పొరేషన్ పాఠశాలల్లో విద్యాబోధన చేపట్టాలని, ఇందుకు అవసరమైన చర్యలు తీసుకొంటున్నామని చెబుతున్న మంత్రులు, అధికారుల మాటల్లో ఎంతమాత్రం

సంతరించుకొంది గాని మునిసిపల్ పరిధిలోని పాఠశాలల పరిస్థితి మాత్రం నానాటికీ తీసికట్టు నాగంభట్టు అన్న చందంగా వుంది. ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాలల్లో చదివించే ఆర్థిక స్తోమత లేని సామాన్య, పేద ప్రజలు తమ పిల్లలను కార్పొరేషన్ యాజమాన్యాన నడిచే పాఠశాలలకు చదువుకొనేందుకు పంపుతుంటారు. అలాంటి విద్యార్థులకు మంచి విద్యను అందించాల్సిన అవసరం, కావలసిన కనీస సౌకర్యాలను అందించాల్సిన బాధ్యత అధికారులపై వుంది. అయితే

నెల్లూరు కార్పొరేషన్ నేతృత్వంలో నడిచే పాఠశాలలను పరిశీలించినట్లయితే వీటికి దూరంగా వున్నాయి. కూర్చొనేందుకు అనువైన బల్లలు లేక, మరుగుదొడ్ల సౌకర్యాలు లేకుండా వున్నాయి. మంచినీటి సౌకర్యం కొన్ని

పాఠశాలల్లో లేదు. ఎసినగర్ మునిసిపల్ ఎలిమెంటరీ స్కూల్‌లో అయితే పాఠశాలపై కప్పు వేసిన రేకులు ఎగిరిపోయి ఎండకు, వానకు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. కలెక్టర్ కార్యాలయం వద్ద గల చిన్ని అంజనేయులు గుప్తా మునిసిపల్ ఎలిమెంటరీ

మెంటరీ స్కూల్ పరిస్థితులోనూ ఏ మాత్రం మార్పు లేదు. అపరిశుభ్ర వాతావరణం అక్కడ దర్శనమిస్తుంది. స్టోన్‌హౌస్‌పేట ప్రాంతంలోని తోటబడి గురించి పట్టించుకొనేవారు లేరు. ఈ పాఠశాలకు ప్రహరీగోడ లేదు. ఫర్నిచర్ సౌకర్యాలు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకొంది. దీనికితోడు ప్రహరీగోడ లేకపోవడంతో తాగుబోతులు, జూదరులకు ఇది కేంద్రంగా మారింది. రాత్రిళ్లు ఇక్కడే పేకాట ఆడడం, తాగి సీసాలు పడేస్తుండడంతో విద్యార్థులు, టీచర్లు భయపడుతున్నారు. ఈ ప్రాంతంలో ఎక్కువగా లారీలు లోడింగ్, అన్‌లోడింగ్ జరుగుతుంటుంది. పాఠశాలకు ప్రహరీగోడ కూడా లేకపోవ

దంతో వాహనాలు పాఠశాలలోకి వచ్చేస్తున్నాయి. గత సంవత్సరం ఇదే పాఠశాలలో చదువుకొనే విద్యార్థి లారీ చక్రాల క్రిందపడి మరణించిన సంగతి తెలిసిందే. ఇంత జరుగుతున్నా పాలకుల్లో గాని, అధికారుల్లోగాని చలనమే లేదు. కార్పొరేషన్ పాఠశాలల అభివృద్ధికి, కనీస సౌకర్యాల కల్పనకు వారు ఎలాంటి చర్యలు చేపట్టక పోవడంపై విద్యార్థుల తల్లితండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రంగనాయకులపేటలోని ఇసుకడొంక రోడ్డులోగల ఎలిమెంటరీ స్కూలు, ఆనకట్ట రోడ్డులోని

ఎలిమెంటరీ స్కూలు అతీగతీ లేక, విద్యార్థులు ఇక్కట్లు పడుతున్నారు. దీనికితోడు కార్పొరేషన్ పాఠశాలల్లో ఉపాధ్యాయుల ఖాళీలు భర్తీ కావడం లేదు. 1992 నుంచి ఖాళీలు భర్తీ చేయలేదు. 1997లో కొన్ని పోస్టులను భర్తీ చేశారు. దీనితర్వాత రెండువేల సంవత్సరంలో ముప్పయ్ మూడు పోస్టులను భర్తీ చేయడం జరిగింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు రిక్రూట్‌మెంట్‌లు లేవు. దీంతో కార్పొరేషన్ స్కూళ్లలో చదువు చట్టుబండలయ్యింది.


## స్మృత్యంజలి





స్వర్గీయ తోటపల్లి కేశవులు నాయుడు

జననం: 08.05.1924 మరణం: 4.6.2007

మా అభివృద్ధికి కారకులు, అనురాగంతో మమ్మల్ని తన గుండెలలో దాచుకున్న ప్రేమ మయుడు

**శ్రీ తోటపల్లి కేశవులు నాయుడు గారు**

4వ తేది నెల్లూరులో స్వర్గస్తులయ్యారు. ఆ మహనీయునికి స్మృత్యంజలి ఘటిస్తూ....

అశ్రునయనాలతో....

కుమారులు - కోడళ్ళు

**టి.శ్రీధర్ - టి.పద్మావతి**

**టి.రాజశేఖర్ - టి.రాణి**

కుమార్తె - అల్లుడు

**జి.సుజాత - జి.సింహాద్రి**

ముని మనుమడు: కె.విష్ణు కౌస్తుభ్

భార్య **టి.పుష్పావతమ్మ**

మనుమలు, మనుమరాండ్లు:

కె.శ్రీరాంప్రసన్న, రాజేష్ టి.రెడ్డి,

టి.కోసలరామ్, టి.సునీల్, కె.రాజేశ్వరి,

టి.అనుపమ, టి.భవ్యదీప్తి,

టి.స్రవంతి, టి.ప్రియాంక

ఓంసాయి శ్రీ సాయి జయ జయ సాయి

# శ్రీ షిర్డి సాయి బాబా మందిరం

కొత్తూరు గ్రామం, ఇందుకూరుపేట మండలం, నెల్లూరు జిల్లా. ఆంధ్రప్రదేశ్



షుమారు కోటి యాభై లక్షలతో అర్థ ఎకరా విస్తీర్ణంలో కొత్తూరు గ్రామంలో అతి సుందరంగా నిర్మించబడుతున్న సాయిబాబా మందిరం మరియు దత్తాత్రేయగుడి, అయ్యప్పస్వామిగుడి, నవగ్రహ మండపం నిర్మాణాలకు వదాన్యులైన దాతల నుండి సహకారము కోరడమైనది. దాతలు ముందుకు వచ్చి దేవాలయ అభివృద్ధికి తోడ్పడి బాబా కృపా కటాక్షములు పొందగలరని ఆశిస్తున్నాము.

**కలికి కోదండరామిరెడ్డి - శ్రీలత**
ధర్మకర్తలు

విరాళాలు డిడి రూపంలో శ్రీ షిర్డి సాయిబాబా మందిరం ట్రస్ట్, బెంగుళూరు పేరు మీద పంపవలసినదిగా కోరుతున్నాము.

## శ్రీ షిర్డి సాయిబాబా మందిరం ట్రస్ట్ (Regd.)

నెం.419, 14A క్రాస్, 20మెయిన్, ఫస్ట్ బ్లాక్, రాజాజినగర్, బెంగుళూరు - 560 010,
ఫోన్స్: +91-80-23525662, 63, 64. ఫ్యాక్స్: +91-80-23525665

Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.